
.... నిపుణ పేజీల్లో ....
- సరస్సుల్లో 'లిట్టోరల్ మండలం'గా దేనికి పేరు?
- భారతదేశంలో సముద్ర తీరరేఖ పొడవు ?
- 'ద్రవాభిసరణ' ప్రక్రియ అంటే ఏమిటి?
- కాంతి విద్యుత్తు ఫలితాన్ని వివరించిన శాస్త్రవేత్త?
- రాజ్యాంగ పరిషత్తు ముఖ్య సలహాదారు ఎవరు?

మన రాష్ట్రం మన పత్రిక

# నమస్తే తెలంగాణ

NAMASTE TELANGANA



పసిడికి పండుగ కళ

మళ్లీ పెరుగుతున్న ధరలు

ఒక్కరోజే రూ.770 ఎగిసిన తులం రేటు › 7

శనివారం SATURDAY 21.10.2023 | హైదరాబాద్ HYDERABAD | పేజీలు: 10+10+16/12 Pages: 10 +10+16/12 | సంపుటి (Volume): 13 ‖ సంచిక (Issue): 137 ‖ వెల (Price) రూ.6.50 | సప్తమి

శనివారం, సూర్యోదయం: 6-11, సూర్యాస్తమయం: 5-51. శ్రీ శోభకృత్ నామ సంవత్సరం దక్షిణాయనం శరద్ రుతువు ఆశ్వయుజ మాసం శుక్ల పక్షం తిథి: సప్తమి రాత్రి 9-53. నక్షత్రం: పూర్వాషాఢ రాత్రి 7-53 వరకు. వర్జ్యం: తెల్లవారుజామున 5-59 నుంచి ఉదయం 7-31 వరకు, పునర్ వర్జ్యం: తెల్లవారుజామున 3-31 నుంచి తెల్లవారుజామున 5-03 వరకు. రాహుకాలం: ఉదయం 9-06 నుంచి ఉదయం 10-33 వరకు. దుర్ముహూర్తం: ఉదయం 6-11 నుంచి ఉదయం 6-58 వరకు. అమృతకాలం: పగలు 3-15 నుంచి సాయంత్రం 4-48 వరకు. త్రిరాత్రి ఉత్సవం ఆరంభం.

PUBLISHED FROM HYDERABAD • KARIMNAGAR • WARANGAL • KHAMMAM • NALGONDA • MAHABUBNAGAR • NIZAMABAD

www.ntnews.com /ntdailyonline



## ఒక్కో కార్మికుడికి 1.68 లక్షలు

లాభాల్లో వాటా పంచిన సింగరేణి యాజమాన్యం

42 వేల మంది కార్మికుల ఖాతాల్లో రూ. 711.18 కోట్ల నగదు జమ › 4

నేడు ఒక్కొక్క కార్మికుడికి 25 వేల ఫెస్టివల్ అడ్వాన్స్

## డీఎస్సీ దరఖాస్తుకు 28 వరకు చాన్స్

పరీక్షార్థుల విజ్ఞప్తి మేరకు గడువు పెంచిన విద్యాశాఖ

ఇప్పటికే 1.5 లక్షల దరఖాస్తుల నమోదు › 4



## 15 వరకు ఎండలే!

10 రోజుల ముందే రాష్ట్రం నుంచి నైరుతి నిష్క్రమణ

నవంబర్ రెండోవారం తర్వాతే చలి వాతావరణం › 4



శుక్రవారం బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కేటీఆర్ సమక్షంలో పార్టీలో చేరిన సీనియర్ నేతలు రావుల చంద్రశేఖర్‌రెడ్డి, జిట్టా బాలకృష్ణారెడ్డి, టీఎన్జీవో మాజీ అధ్యక్షుడు మామిండ్ల రాజేందర్

# తెలంగాణ ఆత్మగౌరవమా ఢిల్లీ అహంకారమా?

## తెలంగాణ అస్తిత్వంపై దాడిని తిప్పికొట్టాలి: కేటీఆర్

తెలంగాణలో ఒకవైపు కాంగ్రెస్.. మరోవైపు బీజేపీ సృష్టిస్తున్న రాజకీయ కలుషిత, కల్లోలిత వాతావరణంతో కలత చెందుతున్న ఉద్యమశక్తులు తిరిగి ఏకమవుతున్నాయి. తెలంగాణకు అసలైన రక్షణకవచం కేసీఆరేనని నమ్ముతున్న బుద్ధిజీవులు, ఉద్యమకారులు తిరిగి బీఆర్ఎస్‌లో చేరుతున్నారు.

*పూటకోసారి ఢిల్లీ, గుజరాత్ అధిష్ఠానాల వైపు చూసే పార్టీల్లో.. ఆత్మగౌరవం ఉన్నవారిగా ఇమడలేక వారు బయటకు వస్తున్నారు. ఎన్నికల ముంగిట ఆయా పార్టీలు ప్రజలకు తామేం చేస్తాయో చెప్పడం కన్నా, కేసీఆర్‌ను దెబ్బకొడితే ఇక తమకు తిరుగుండదన్న ధోరణితో వ్యవహరించడాన్ని కరడుకట్టిన తెలంగాణవాదులుగా వారు జీర్ణించుకోలేకపోతున్నారు.*

స్వామిగౌడ్.. దాసోజు శ్రవణ్, ఏపూరి సోమన్న, పల్లె రవికుమార్, బూడిద భిక్షమయ్యగౌడ్ ఇలా ఎందరో బీఆర్ఎస్ బావుటాను తిరిగి చేతబట్టుకుంటున్నారు. ఇప్పుడు సీనియర్ నేత రావుల చంద్రశేఖర్‌రెడ్డి, తెలంగాణ యువజన సంఘాల నేత జిట్టా బాలకృష్ణారెడ్డి, టీఎన్జీవో మాజీ అధ్యక్షుడు ఎం రాజేందర్ శుక్రవారం కేటీఆర్ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. › 2

- రాష్ట్రాన్ని ఆగం చేయాలన్న కుట్రను భగ్నం చేయాలి
- కేసీఆర్ పాలనలో ఏం తక్కువైందో చెప్పాలె..
- మోదీని కౌగిలించుకున్నది రాహుల్ కాదా..?
- సోనియా, రాహుల్‌ను నాడు తిట్టింది రేవంత్‌రెడ్డే
- బీసీ గణనపై రాష్ట్ర అసెంబ్లీ ఏనాడో తీర్మానించింది
- కేంద్రానికి పంపినా ఇంతవరకు చర్యలు శూన్యం
- కాంగ్రెస్ రాష్ట్రాల్లో కులగణన ఎందుకు చేస్తలేరు?
- కాంగ్రెస్‌కు ఐదారుగురు సీఎం అభ్యర్థులు దొరికారు
- కానీ, ఆ పార్టీకి తెలంగాణలో ఓటర్లే దొరకడం లేదు
- వారం రోజుల్లో మరో 3వేల కోట్ల రైతురుణాల మాఫీ
- మున్ముందు ముదిరాజ్‌లకు సముచితస్థానం కల్పిస్తాం
- మూడోసారీ ముఖ్యమంత్రి కేసీఆరే: మంత్రి కేటీఆర్

**బీఆర్ఎస్‌లో చేరిన రావుల చంద్రశేఖర్, జిట్టా బాలకృష్ణ, టీఎన్జీవో మాజీ అధ్యక్షుడు మామిండ్ల రాజేందర్**

# కుల గణనపై కాంగ్రెస్ కహానీ!

- తెలంగాణలో 2014లోనే పూర్తిస్థాయి అధ్యయనం
- సమగ్ర కుటుంబ సర్వే పేరుతో సమాచార సేకరణ
- దాని ఆధారంగానే పథకాల రూపకల్పన, అమలు
- 2011లో కులగణన చేసి పక్కనబెట్టిన కాంగ్రెస్
- కాకా ఖలేల్కర్ కమిటీ సిఫారసులూ బుట్టదాఖలు
- తెలంగాణలో కులగణనపై రాహుల్‌గాంధీ కొత్తపాట



హైదరాబాద్, అక్టోబర్ 20 (నమస్తే తెలంగాణ): రాష్ట్రంలో తాము అధికారంలోకి వస్తే కుల గణన చేపడుతామని కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ శుక్రవారం హామీ ఇవ్వడంపై బీఆర్ఎస్ నేతలు ఎద్దేవా చేస్తున్నారు. రాహుల్ తెలంగాణలో పర్యటించే ముందు ఇక్కడ ఏం జరుగుతున్నదో, ఏం జరిగిందో తెలుసుకుంటే బాగుంటుందని సలహా ఇస్తున్నారు. తెలంగాణలో ఎప్పుడో కుల గణన జరిగిన విషయాన్ని రాహుల్‌గాంధీకి గుర్తు చేస్తున్నారు. ముఖ్యమంత్రిగా కేసీఆర్ బాధ్యతలు చేపట్టిన తర్వాత ప్రజల సమగ్ర సమాచారం ప్రభుత్వం దగ్గర లేదని గుర్తించారు. పాలనలో ఒక్క అడుగు ముందుకు వేయాలన్నా రాష్ట్ర ఆర్థిక, సామాజిక పరిస్థితిపై అవగాహన రావాలన్నా కచ్చితంగా ప్రజల సమగ్ర సమాచారం ప్రభుత్వం వద్ద ఉండాలని ఉద్దేశంతో రాష్ట్రవ్యాప్తంగా › 2వ పేజీలో

